# Department of Microbiology, AIIMS, Bibinagar designated as Regional Coordinator of National One Health Program

## పరిశోధనలు ముమ్మరం చేయండి

బీబీనగర్, న్యూస్‌టుడే: మానవ, పశువైద్య శాస్త్రాలపై పరిశోధనలు ముమ్మరం చేయాలని ఎయిమ్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ రాహుల్ నారంగ్ తెలిపారు. వరల్డ్ వన్ హెల్త్ డే పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్‌లోని మైక్రో బయోలాజీ విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రాబీస్ పై మల్టీ డిస్ప్లినరీ సింపోజియాన్ని ప్రారంభించి మాట్లాడారు. మానవులకు సోకుతున్న వ్యాధులతోపాటు జంతువులకు వ్యాపిస్తున్న వ్యాధులపై ఒకే వేదికపై పరిశోధనలు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. 2030 నాటికి రాబీస్ నిర్మూలన లక్ష్యంతో పరిశోధనలు ముమ్మరం చేయాలని కోరారు. మానవులు, జంతువులకు వ్యాపిస్తున్న వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఐకార్ ఎన్ఆర్‌సీఎం డైరెక్టర్ బరుబుద్దే, వైద్యులు లక్ష్మీజ్యోతి, శ్యామల, చక్రపాణి, శ్రీనివాస్, సంగీత, సంపత్ ఉన్నారు.




మాట్లాడుతున్న ఎయిమ్స్ ఇన్‌ఛార్జి డైరెక్టర్ రాహుల్ నారంగ్



# రేబీస్ నిర్మూలన కొరకు కృషి చేయాలి:డీన్ డాక్టర్ రాహుల్ నారంగ్

యాదాద్రి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలో ఎయిమ్స్ లో ఘనంగా ఆరోగ్య దినోత్సవం బీబీనగర్ అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని రేబీస్ నిర్మూలన కొరకు కృషి చేయాలని డాక్టర్ రాహుల్ నారంగ్ తెలిపారు. ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని రాబిస్పై మల్టీ డిసి ప్లీనరీ సింపోజియ నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ప్రొఫెసర్లు మాట్లాడిన ముఖ్యమైన అంశాలలో రేబీస్ నిర్మూలన కొరకు కృషి చేయాలని తెలిపారు. 2030 నాటికి రేబీస్ నిర్మూలన ప్రధాన లక్ష్యమని జిహెచ్ఎంసి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మి, వెటర్నరీ యూనివర్సిటీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.